# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 15 అక్టోబర్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:03 సంచిక: 67

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## 42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

కాంగ్రెస్ పార్టీ బిసిలకు అండగా జీవో ఇచ్చింది

హైకోర్టు జీవోను కొట్టేయడం బాధాకరం

సుప్రీంలో గట్టిగా వాదనలు వినిపించేందుకు సిద్ధం

అభిషేక్ మను సంఘ్వితో చర్చించామన్న పిసిసి చీఫ్



## రిజర్వేషన్లు బిసిల హక్కు

ఎవరి దయాదాక్షిణ్యాలతో ఇచ్చేవి కావు

కొన్ని పార్టీలవి రెండు నాల్కల ధోరణి

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం




# హైకోర్టు స్టేను సవాల్ చేసిన సర్కార్

ఢిల్లీ:బీసీ రిజర్వేషన్ల పెంపుపై హైకోర్టు ఇచ్చిన స్టేను సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాలు చేసింది. బీసీలకు 42% శాతం రిజర్వేషన్ల జీవో పై హైకోర్టు స్టే తొలగించాలని అందులో కోరింది. సుదీర్ఘ కసరత్తు అనంతరం సోమవారం అర్ధరాత్రి పిటీషన్ దాఖలు చేసినట్లు సమాచారం. అందులో ఏముందంటే.. 50% రిజర్వేషన్లు పరిమితి నియమమే తప్ప రాజ్యాంగ పరమైనది కాదని పిటిషన్‌లో తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. హైకోర్టు తమ వాదనలు సంపూర్ణంగా వినకుండానే జీవో 9పై స్టే విధించిందని తెలిపింది. ఓబీసీ సమగ్ర వివరాలను కుల సర్వే ద్వారా సేకరించాం. కమిషన్ అధ్యయన తర్వాత రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించారు. తెలంగాణలో 56% పైగా బీసీలు ఉన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారమే వారికి 42 శాతం రిజర్వేషన్లు కేటాయించామని పిటిషన్ లో పేర్కొంది ప్రభుత్వం. వీలైనంత త్వరగా విచారణకు స్వీకరించాలని విజ్ఞప్తి చేసింది.

ఈ శనివారం నుంచి పదిరోజుల పాటు సుప్రీం కోర్టుకు సెలవులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వారాంతం లోపే ఈ పిటిషన్ విచారణకు వచ్చే అవకాశం కనిపిస్తోంది. మరోవైపు.. ఈ వ్యవహారంలో ఇప్పటికే ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు కావడంతో విచారణ జరిగితే వాటిని కూడా కలిపి సుప్రీం కోర్టు విచారణ జరపనుంది



## బిసి రిజర్వేషన్లు అడ్డుకున్న బిజెపి, బిఆర్ఎస్

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో తట్టుకోని బిఆర్ఎస్

మంత్రి కొండా సురేఖ మండిపాటు



## కుటుంబ కలహాల నేపథ్యం

ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య



## సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం

సంపన్నులను కలవర పెడుతున్న ధరలు

లక్షా 30 వేలు దాటేసిన బంగారు తులం ధర



## తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు

అడిగిన సమాచారం ఇవ్వాల్సిందే

ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం



కదులుతున్న బస్సులో మంటలుప్రయాణికుల్లో

## 15మంది సజీవ దహనం

బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీపంలోని అర్మీ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అగ్నిమాపక శకటాలు రంగంలోకి దిగి చుట్టుపక్కలకు మంటలు విస్తరించకుండా వెంటనే అదుపులోనికి తెచ్చాయి.

## మల్లోజుల వేణుగోపాల్ లొంగుబాటు

మావోయిస్టు పార్టీలో రెండో స్థానంలో ఉన్న నాయకుడు

60 మందితో కలిసి మహారాష్ట్రలో పోలీసుల చెంతకు..

ఈ నెల 16న ఆ రాష్ట్ర సీఎం సమక్షంలో అధికారిక ప్రకటన!

44 ఏళ్ల అజ్ఞాతవాసానికి తెర

పార్టీ పంథాపై ఇటీవలే లేఖల పరంపర



మావోయిస్టు పార్టీ అగ్రనేత, దాదాపు రెండో స్థానంలో చలామణి అవుతున్న మల్లోజుల వేణుగోపాల్ ఎలియాస్ అభయ్ ఉద్యమాన్ని వీడి జనజీవనస్రవంతిలోకి అడుగుపెట్టారు. 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి మంగళవారం మహారాష్ట్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు. మావోయిస్టు పార్టీ పంథా సరిగా లేదంటూ కొన్ని రోజులుగా బహిరంగ లేఖలు రాస్తున్న ఆయన చివరకు అజ్ఞాతం వీడారు. పార్టీలో దశాబ్దకాలంగా నెలకొన్న తప్పిదాలకు తానూ బాధ్యుడినంటూ ఇటీవలే అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్‌బ్యూరో నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన అభయ్..

ఇప్పుడు పూర్తిగా ఉద్యమాన్ని వదిలిపెట్టారు. తీవ్ర ఒడిదొడుకులతో సాయుధ ఉద్యమం బలహీనపడుతోందన్న ప్రచారం నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి ఇది ఇబ్బందికర పరిణామమే. ఈ నెల 16న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ గడ్చిరోలి పర్యటనలో అభయ్ లొంగుబాటును అధికారికంగా ప్రకటించనున్నారు.



## గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు

సిఎం రేవంత్ చేతుల మీదుగా శిల్పకళా వేదికలో అందచేత

ఏర్పాట్లపై అధికారులతో సమిక్షించిన సిఎస్ రామకృష్ణారావు

ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

